క్లుప్తంగా

కంటి వైద్య శిబిరం



కోస్గిరూరల్: జిల్లా అంధత్వ నియంత్రణ సంస్థ, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కంటి వైద్య శిబిరం విజయవంతమైనట్లు వైద్యులు భాస్కర్‌గౌడ్ అన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించిన శిబిరంలో 35 మందికి శుక్లాలు ఉన్నట్లు గుర్తించారు. రాంరెడ్డి కంటి ఆస్పత్రిలో ఉచితంగా వారికి ఆపరేషన్లు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు పూర్ణచంద్రయాదవ్, జిల్లా క్యాబినెట్ ఉపాధ్యక్షుడు బెజ్జు వెంకట్రాములు, వెన్నశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి



కొత్తపల్లి: విద్యార్థులకు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలని తహసీల్దార్ జయరాములు అన్నారు. మండల పరిధిలోని మన్నాపూర్ ప్రాథమిక పాఠశాలను గురువారం తనిఖీ చేశారు. విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం, రికార్డులు, బియ్యం నిల్వలు పరిశీలించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

మాగనూర్: విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎంపీడీఓ రహ్మతుద్దీన్ అన్నారు. గురువారం మండల పరిధిలోని వడ్వాట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి మెనూ ప్రకారం భోజనం అందించాలన్నారు. అనంతరం గ్రామంలోని నర్సరీ, కమ్యూనిటీ ప్లాంటేషన్ తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శి, ఎఫ్ఏ తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

కోస్గి రూరల్: అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకొని పోలీసులకు అప్పగించినట్లు తహసీల్దార్ బక్క శ్రీనివాసులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం రాత్రి మండల పరిధిలోని లోదిపూర్ గ్రామ శివారులో ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను రెవెన్యూ అధికారులు పట్టుకుని పోలీసులకు అప్పగించినట్లు పేర్కొన్నారు.

నేడు ఇసుక వేలం

కోస్గి రూరల్: సీజ్ చేసిన ఇసుక డంప్‌కు శుక్రవారం వేలం నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ శ్రీనివాసులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కడంపల్లి గ్రామ శివారులో సీజ్ చేసిన ఇసుకకు వేలం ఉదయం 11 గంటలకు తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

గురుకుల పాఠశాలకు ఎంపిక

కోస్గి రూరల్: మండల పరిధిలోని నాచారం ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం గురుకుల పాఠశాలకు ఎంపికైన విద్యార్థులను ప్రధానోపాధ్యాయురాలు సుమిత్ర అభినందించారు. ఐదో తరగతి ప్రవేశానికి మొదటి జాబితాలో మణిదీప్, వర్షిణి, ముదిరెడ్డిపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులు పల్లవి, దీక్ష, బాలకృష్ణ, ముక్తిపాడ్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులు విష్ణుప్రియ ఎంపికైనట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉపాధ్యాయ బృందం బహుమతులు అందించి అభినందనలు తెలియజేశారు.

ఉపాధ్యాయులకు ఘన సన్మానం

మక్తల్: మండలం సామాన్‌పల్లి గ్రామంలో గురువారం ప్రాథమిక పాఠశాలలో పదోన్నతిపై వెళ్లిన ఉపాధ్యాయులు శ్రీనివాస్‌రావు, బాల్‌రాజ్‌లను ఘనంగా సన్మానం చేశారు. పాఠశాలకు వారు చేసిన సేవలపై కొనియాడారు. కార్యక్రమంలో క్లస్టర్ జీహెచ్‌ఎం చంద్రకళ, హెచ్‌ఎం వెంకట్‌రెడ్డి, ప్రత్యేక అధికారి మహదేవ్, నజియా, మమత, లక్ష్మణ్, హనుమప్ప తదితరులు పాల్గొన్నారు.

భూసేకరణ నోటిఫికేషన్ రద్దు చేయాలి

మక్తల్: మక్తల్– కొడంగల్– నారాయణపేట ఎత్తిపోతల పథకానికి సంబంధించిన భూసేకరణ నోటిఫికేషన్ రద్దు చేయాలని మండలంలోని కాట్రెవ్‌పల్లి రైతులు గురువారం జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. భూత్పూర్ రిజర్వాయర్ కింద 300 ఎకరాల భూమిని రైతులు కోల్పోయినట్లు తెలిపారు. ప్రస్తుతం ఎత్తిపోతల పథకం కింద తమ భూములు దాదాపు 90 ఎకరాలు ఓపెన్ కాల్వ కింద పోతుందన్నారు. తమకు న్యాయం చేయాలని కోరారు.

బ్రహ్మోత్సవాలకు వేళాయె..



లక్ష్మీవేంకటేశ్వర స్వామి మూలవిగ్రహం



చింతలరాయస్వామి

- నేటి నుంచి ప్రారంభంకానున్న ఉత్సవాలు
- నెల రోజుల పాటు ప్రత్యేక పూజలు
- ఉత్సవాల్లో పశువులను కొనడం, అమ్మడం ప్రత్యేకత

కృష్ణా: మండల పరిధిలోని గుడెబల్లూర్‌లోని స్వయంభూ లక్ష్మీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు నేటి నుంచి ప్రారంభంకానున్నాయి. శుక్రవారం ఉదయం ఉత్సవ విగ్రహాలను కృష్ణా నదికి తీసుకెళ్లి, అక్కడి నుంచి ఆలయానికి తీసుకెళ్లడంతో పాటూ పల్లకీ సేవ, ప్రత్యేక పూజలు, అభిషేకం నిర్వహిస్తారు. అదే విధంగా 12న శనివారం తెల్లవారుజామున 5 గంటలకు ప్రభోత్సవం, గ్రామస్తుల నుంచి జ్యోతులు, 13న ఆదివారం తెల్లవారు జామున 5 గంటలకు స్వామివారి రథోత్సవం, సాయంత్రం పాలఉట్లు పగులకొట్టడం వంటి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. 14న పల్లకిలో కృష్ణానదికి తీసుకెళ్లి అక్కడ ఉత్సవ విగ్రహాలకు అమృతస్నానం తదితర క్రతువులు నిర్వహిస్తారు. ఉత్సవాల సందర్భంగా సందెరాళ్ల పోటీలు ఏర్పాటు చేశారు.

పశువుల క్రయవిక్రయాలు ప్రత్యేకత..

ఉమ్మడి జిల్లాలో జాతర ఉత్సవాల్లో మూడో పెద్దజాతరగా గుడెబల్లూర్ జాతరకు పేరు. ఉత్సవాల సందర్భంగా నెలరోజుల పాటూ పశువుల క్రయ, విక్రయాలు నిర్వహిస్తారు. జాతరలో పశువులు కొనడానికి రాష్ట్ర ప్రజలే కాక కర్ణాటక రైతులు ఆసక్తి చూపిస్తుంటారు. జాతరలో భక్తులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.

జట్టి హనుమాన్ జాతర

నారాయణపేట రూరల్: భక్తుల కొంగు బంగారంగా విరాసిల్లుతున్న జాజాపూర్ జట్టి హనుమాన్ జాతర ఉత్సవాలు శనివారం నుంచి ప్రారంభం కానున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సంతానం లేనివారు ఉత్సవాల సందర్భంగా నిర్వహించే యజ్ఞంలో పాల్గొంటే పిల్లలు పుడతారని భక్తుల నమ్మకం. అలా సంతానం కల్గిన వారు పిల్లలతో వచ్చి బెల్లంతో తులాభారం చేసి ఆలయానికి సమర్పించి మొక్కలు తీర్చుకోవడం ఆనవాయితీ. నిజాం పాలనలో పంచకట్టపై ఉన్న హనుమాన్ విగ్రహాన్ని తొలగించారనే ఉద్దేశంతో 1990లో ఆర్ఎస్ఎస్ సేవకులు విగ్రహాన్ని పునర్నిర్మించారు.



జాజాపూర్‌లో జట్టిహనుమాన్ ఆలయం

ఘనంగా రథోత్సవం



కృష్ణా: మండల పరిధిలోని చేగుంటలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా రథోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు, అలంకరణ, రుద్రాభిషేకం, బిల్వార్చనతో పాటు పల్లకీ సేవ, నందికోలు ఉత్సవం జరిపించారు. మఠాధిపతులచే భక్తి ప్రవచనాలు, భజన మండలి భజనగీతాలు, తదితర కార్యక్రమాలు అలరించాయి. నిర్వహించారు. ఈ ఉత్సవాలకు మన రాష్ట్ర ప్రజలే కాక, కర్ణాటక, మహారాష్ట్రల నుండి వేలాది మంది భక్తులు హాజరై తమ మొక్కులను తీర్చుకున్నారు.

భక్తులు ఉత్సవాలకు రాష్ట్రంలోని పలు జిల్లాలతో పాటు, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ నుంచి తరలిరానున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

నేటి నుంచి చింతలరాయస్వామి జాతర

నారాయణపేట రూరల్: మండలంలోని సింగారంలో స్వయంభూ చింతలరాయస్వామి జాతర శుక్రవారం నుంచి ఘనంగా ప్రారంభం కానున్నాయి. మూడు రోజుల పాటు జరిగే ఉత్సవాల్లో భాగంగా మొదటిరోజు ఆలయ అర్చకులు వెంకోబాచారి ఇంటి నుంచి పల్లకీసేవా కార్యక్రమం నిర్వహిస్తారు. స్వామివారికి పంచామృతాభిషేకం, పుష్పాలంకరణ, హారతి తదితర పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తారు. శనివారం పౌర్ణమి సందర్భంగా ప్రత్యేక పూజలు, అన్నదానం, రాత్రి ఉద్దాల ఉత్సవం, ఆదివారం చివరిరోజు చక్రస్నానంతో ఉత్సవాలు ముగియనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. భక్తులు ఉత్సవాలకు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని ఆలయ కమిటీ సభ్యులు కోరారు.

రేషన్‌కార్డులు మంజూరు చేయాలి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

మాగనూర్: రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న రేషన్‌కార్డులు వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేస్తు పీఓడబ్ల్యూ, పీవైఎల్ ఆధ్వర్యంలో రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం ఇన్‌చార్జ్ తహసీల్దార్ సురేష్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘ జిల్లా అధ్యక్షురాలు శారద మాట్లాడుతూ.. అర్హులైన పేదలందరికీ రేషన్‌కార్డులు ఇవ్వాలన్నారు. అదే విధంగా రేషన్ షాపుల్లో 14 రకాల నిత్యావసర సరకులను ఉచితంగా పంపిణీ చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు మహాదేవి, మల్లేష్, సంధ్య, రాజు, నర్సమ్మ, శిరీష, సుశీల, పద్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

షీటీంపై అవగాహన ఉండాలి



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న షీటీం సభ్యులు

నారాయణపేట రూరల్: మహిళలు తమ రక్షణకు షీటీం సేవలు అందుబాటులో ఉంటాయన్న విషయంపై అవగాహన ఉండాలని షీటీం కానిస్టేబుల్ బాలరాజు అన్నారు. గురువారం మండలంలో కేంద్రంలోని దత్తబృందావన్ బీఈడీ కళాశాల విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళలు, బాలికలు ఈవ్‌టీజింగ్, ర్యాగింగ్, ప్రేమ పేరుతో వేధింపులు ఎదురైనపుడు డయల్ 100, మహిళా హెల్ప్‌లైన్ నంబర్ 87126 70398కు సమాచారం అందించాలన్నారు. గుడ్, బ్యాడ్ టచ్ గురించి తెలిసి ఉండాలన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు, షీటీం సభ్యులు చెన్నయ్య, జ్యోతి, కవిత పాల్గొన్నారు.

'రైతుల సంక్షేమానికే కొనుగోలు కేంద్రాలు'



ఈర్లదిన్నెలో వరికొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న తహసీల్దార్ రవికుమార్ యాదవ్

అమరచింత: రైతులు పండించిన వరిధాన్యాన్ని నేరుగా ప్రభుత్వమే కొనుగోలు చేస్తూ మద్దతు ధర ఇవ్వడంతో పాటు సన్నాలకు రూ.500 బోనస్ ఇస్తుందని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ రవికుమార్‌యాదవ్ కోరారు. మండలంలోని ఈర్లదిన్నె, నందిమళ్ల, ఎక్స్‌రోడ్‌లో గురువారం ఐకేపీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ధాన్యం అమ్మే సమయంలో ఇబ్బందులు ఎదుర్కోవద్దనే ఉద్దేశంతో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారన్నారు. కార్యక్రమంలో ఏపీఎం కృష్ణవేణి, సీసీ బీసన్న, తిరుపతమ్మ, నిజాం, కాంగ్రెస్ నాయకులు అరుణ్, వెంకటన్న, చిన్న ఆశిరెడ్డి పాల్గొన్నారు.

నేడు వరి కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

ఖిల్లాఘనపురం: మండలంలోని పలుగ్రామాల్లో శుక్రవారం వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనున్నట్లు సింగల్‌విండో చైర్మన్ మురళీధర్‌రెడ్డి, సీఈఓ ప్రకాష్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఉదయం 9:30 గంటలకు మండలంలోని అప్పారెడ్డిపల్లిలో, 10 గంటలకు మల్కిమియాన్‌పల్లి, 10:15 కు ఈర్లతండా, 10:30 గంటలకు అల్లమాయపల్లి, 11:10 గంటలకు తిర్మలాయపల్లి, 11:30 గంటలకు కమాలోద్దీన్‌పూర్‌లో సింగల్ విండో, ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసే వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరుగుతుందన్నారు.

మహిళ అదృశ్యం.. కేసు నమోదు



మంగమ్మ (ఫైల్)

కోస్గిరూరల్: మహిళ అదృశ్యంపై కేసు నమోదైన ఘటన మండల పరిధిలో గురువారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు.. మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామానికి చెందిన చిన్న పకీరప్ప భార్య మంగమ్మ కుమార్తెకు ఆరోగ్యం బాగా లేదని బుధవారం ఉదయం కోస్గి ఆస్పత్రిలో చికిత్స అందించి కుమార్తెను మాత్రమే ఇంటికి పంపించింది. ఎంత వెతికినా భార్య ఆచూకీ లభించక పోవడంతో గురువారం మంగమ్మ భర్త పకీరప్ప పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పకీరప్ప ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ బాల్‌రాజ్ తెలిపారు.

అభ్యసన సామర్థ్యాల పరిశీలన



విద్యార్థులతో మాట్లాడుతున్న ఎంఈఓ విద్యాసాగర్

మరికల్: మండలంలోని ఇబ్రహీంపట్నం ప్రాథమిక పాఠశాలను గురువారం మండల విద్యాశాఖ అధికారి విద్యాసాగర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. మధ్యాహ్న భోజనం వండకపోవడంపై సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఈదురు గాలులు.. విరిగిన చెట్లు



మక్తల్: ఈదురు గాలులకు రోడ్డుపై చెట్లు విరిగిపడి వాహనాల రాకపోకలకు అంతరాయం జరిగిన ఘటన మండలంలోని మాద్వార్ స్టేజీ వద్ద గురువారం రాత్రి చోటు చేసుకుంది. రోడ్డుకు అడ్డంగా చెట్లు విరిగి పడటంతో మక్తల్ నుంచి మాద్వార్‌కు వచ్చే ప్రయాణికులకు అంతరాయం ఏర్పాడింది. ఈ నేపథ్యంలో గ్రామానికి చెందిన పలువురు యువకులు సహాయక చర్యలు చేపట్టి రోడ్డుకు అడ్డంగా పడిన చెట్టును తొలగించి ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు.

పారిశుద్ధ్యం లోపించకుండా చర్యలు



ఆత్మకూర్: మండలంలోని గ్రామాల్లో పారిశుద్ధ్యం లోపించకుండా, తాగునీటి ఎద్దడి రాకుండా పకడ్బందీ ప్రణాళికతో ముందుకెళ్తున్నామని ఎంపీఓ శ్రీరాంరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని తిప్పుడంపల్లిలో జీపీ రికార్డులు పరిశీలించి, గ్రామంలో ఉన్న సమస్యల గురించి ఆరా తీశామన్నారు. పంచాయతీ కార్యదర్శులు, కార్మికులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్నామని వివరించారు. అలాగే నర్సరీలను సందర్శించి మొక్కలు వాడిపోకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. తడి, పొడి చెత్తను వేరు చేసి సేంద్రియ ఎరువులు తయారు చేయాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వంశీధర్‌రెడ్డి, పారిశుద్ధ్య కార్మికులు ఉన్నారు.

ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం



కర్నిలో సన్నబియ్యం పంపిణీలో కాంగ్రెస్ నాయకులు

మక్తల్: ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని మక్తల్ మాజీ జెడ్పీటీసీ లక్ష్మారెడ్డి, మార్కెట్ వైస్ చైర్మన్ గణేష్‌కుమార్ అన్నారు. గురువారం మండలంలోని ఉప్పర్‌పల్లి, చిన్నగోప్లాపూర్, కర్ని గ్రామాల్లోని రేషన్ దుకాణాల్లో ప్రజలకు సన్నబియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేదలకు న్యాయం జరుగుతుందన్నారు. ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఆధ్వర్యంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ సతీష్‌కుమార్, మాజీ ఉప సర్పంచ్ కట్ట సురేష్, రవికుమార్, కృష్ణయ్యగౌడ్, భీమేష్, శారద, నాగేష్, రాములు తదితరులు పాల్గొన్నారు.

కృష్ణా: మండంలోని ఆలంపల్లిలో లబ్ధిదారులకు సన్న బియ్యాన్ని తహసీల్దార్ వెంకటేష్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సన్న బియ్యం పంపిణీ పేదలకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సర్ఫరాజ్‌ఖాన్, నాయకులు సిద్ధప్పగౌడ, చంద్రప్ప, అంజప్ప, సకీరప్ప, బాబు, మారెప్ప, తాయప్ప, రాజు తదితరులు పాల్గొన్నారు.

మరికల్: ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిత్యం కృషి చేస్తుందని కాంగ్రెస్ జిల్లా నాయకుడు సూర్యమోహన్‌రెడ్డి అన్నారు. మండలంలోని ఇబ్రహీంపట్నం, మాధవరం గ్రామాల్లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో తహసీల్దార్ అనిల్‌కుమార్, ఆర్ఐ సుధాకర్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు గోర్ల కృష్ణయ్య, రఘుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెంచిన ధరలు వెంటనే తగ్గించాలి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

మక్తల్: వంట గ్యాస్, చమురు ధరలు వెంటనే తగ్గించాలని గురువారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట పీఓడబ్ల్యూ, పీవైఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలు శారద మాట్లాడుతూ.. ప్రధాని మోదీ ప్రభుత్వం కార్పొరేటర్ల కొమ్ము గాస్తు పన్నులు పెంచి పేదల నడ్డి విరుస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడం లేదన్నారు. అనంతరం తహసీల్దార్ సతీష్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు మహాదేవి, రాములమ్మ, బోయనర్సమ్మ, మల్లేష్‌గౌడ్, గోపాలు, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

దామరగిద్ద: కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలు వెంటనే తగ్గించాలని సీపీఎం మాస్‌లైన్ జిల్లా నాయకుడు పెద్దింటి రామకృష్ణ అన్నారు. ధరల పెంపును నిరసిస్తు మండల కేంద్రంలోని సంజీవరాయ చౌరస్తాలో ఖాళీ సిలిండర్లతో నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు తాయప్ప మధు, మహేష్, జిల్లా ఉపాధ్యక్షుడు రాజు, తాయప్ప, భాస్కర్, రాజుకుమార్, అంజి, కట్రెప్ప, మాణిక్యప్ప శ్యామ్‌కుమార్, వసంతమ్మ, బుగ్గమ్మ తదితరులు పాల్గొన్నారు.

నారాయణపేట: కేంద్ర ప్రభుత్వం గ్యాస్ సిలిండర్ ధరల పెంపు నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వెంకట్రామారెడ్డి డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలకు వ్యతిరేకంగా జిల్లా కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తా వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంతర్జాతీయ స్థాయిలో చమురు ధరలు తగ్గితే గ్యాస్,పెట్రోల్, డీజిల్ ధరలు తగ్గుతాయని కానీ ఇందుకు భిన్నంగా ధరలు పెంచుతున్నారని విమర్శించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా నాయకులు గోపాల్, అంజిలయ్య, కాశప్ప, దస్తప్ప, ప్రకాశ్, భీంశప్ప, మల్లేష, గోవింద్, రాములు, పవన్, ఐద్వా జిల్లా అధ్యక్షురాలు రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

కామ్రేడ్ విమల రణదివేకు ఘన నివాళి



రణదివే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

నారాయణపేట: కామ్రేడ్ విమల రణదివే జయంతి వేడుకలో భాగంగా ఆమె చిత్రపటానికి గురువారం సీఐటీయు జిల్లా కార్యదర్శి బల్‌రాం, ఆశా యూనియన్ జిల్లా అధ్యక్షుడు బాలమణి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె చేసిన దేశ సేవలపై కొనియాడారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలన్నారు. కార్మికుల కనీస వేతనాలు అమలు చేయాలని మే20న జరిగే దేశవ్యాప్త సమ్మె విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో కార్మిక, ప్రజా సంఘాల నాయకులు కృష్ణయ్య, సాయిలు, నారాయణమ్మ తదితరులు పాల్గొన్నారు.

నకిలీ పత్తి విత్తనాల పట్టివేత



పంచనామా నిర్వహిస్తున్న అధికారులు

నర్వ: మండలంలోని లంకాల్ గ్రామ శివారులో గురువారం టాస్క్‌ఫోర్స్, పోలీసు, అగ్రికల్చర్ అధికారుల దాడిలో నకిలీ పత్తి విత్తనాలు పట్టుకున్నారు. లంకాల్ గ్రామ శివారులోని కుర్వ బస్వరాజు పొలంలోని షెడ్డులో దాదాపు 2 క్వింటాళ్ల లూస్ పత్తి విత్తనాలున్నాయన్నా సమాచారం మేరకు దాడి చేసి పట్టుకున్నట్లు అధికారులు తెలిపారు. వ్యవసాయ అధికారి అఖిలారెడ్డి పంచనామా నిర్వహించగా ఎస్ఐ కురుమయ్య కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

బ్రిడ్జి నిర్మాణానికి ఎస్టిమేషన్

ధన్వాడ: మండల కేంద్రంలోని బీర్రప్ప దేవాలయం, ఎస్టీఆర్ కాలనీ కుర్వ గేరికి మధ్యలోని అలుగుపై ఉన్న పాత వంతెన ఎస్టిమేషన్‌పై డిప్యూటీ ఈఈ యశ్వంత్, ఏఈ తరుణ్‌రెడ్డి గురువారం పరిశీలించారు. కలెక్టర్ ఆదేశానుసారం వంతెన నిర్మాణం కోసం అధికారులు పరిశీలించారు. ఎస్టిమేషన్ విలువను కలెక్టర్‌కు అందజేస్తామని వారు తెలిపారు. కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



ఎల్‌ఓసీ అందజేత



నర్వ: అనారోగ్యంతో హైదరాబాద్ నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న సీపూర్ గ్రామానికి చెందిన వేణు ఆర్థిక పరిస్థితిపై స్థానిక నాయకులు ఎమ్మెల్యేకు తెలిపారు. స్పందించిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మెరుగైన చికిత్స కోసం రూ.5 లక్షల ఎల్‌ఓసీ మంజూరు చేయించారు. ఈ సందర్భంగా ఎల్‌ఓసీని గురువారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చెన్నయ్యసాగర్, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, సుదర్శన్‌గౌడ్ బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ నేపథ్యంలో బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలియజేశారు.

ఘనంగా మహావీర్ జయంతి వేడుకలు



మహావీర్ చిత్రపటానికి నివాళులర్పించిన అడిషనల్ కలెక్టర్లు

నారాయణపేట: అహింసను ప్రబోధించిన జైన మత ప్రచారకుడు, వర్ధమాన మహావీరుడి జయంతి గురువారం కలెక్టరేట్‌లోని ప్రజావాణి హాల్‌లో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి రెవెన్యూ అదనపు కలెక్టర్ బేన్ షాలోం, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ హాజరై మహావీర్ చిత్రపటానికి నివాళులర్పించారు. ఆయన బోధనలు నేటికీ ఆదర్శనీయమన్నారు. కార్యక్రమంలో డీపీఆర్ఓ రషీద్, ఈడీఎస్ కార్పొరేషన్ అబ్దుల్ ఖలీల్, ఉమాపతి, కలెక్టరేట్ ఏవో జయసుధ, అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.